RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 1854 ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం 02-11-2026 పేజీలు : 04 వెల : 2/-

- కొత్త పింఛన్లు ఎప్పుడు?
- 5,98,193 మంది దరఖాస్తు
- కొత్తగా రెండున్నర లక్షల పింఛన్లు ఇవ్వాలని సర్కార్ సూత్రప్రాయ నిర్ణయం
- 5,98,193 మంది దరఖాస్తు
- కొత్తగా రెండున్నర లక్షల పింఛన్లు ఇవ్వాలని సర్కార్ సూత్రప్రాయ నిర్ణయం
- ఎప్పటి నుంచి ఇస్తారనే దానిపై అధికారుల్లో కొరవడిన స్పష్టత

పెన్షన్... టెన్షన్!!!



హైదరాబాద్: కొత్త చేయూత పింఛన్ల కోసం పేదలకు ఎదురుచూపులు తప్పడం లేదు. వివిధ కేటగిరీల వారీగా దాదాపు ఆరులక్షల దరఖాస్తులు అందాయి. మెజారిటీ జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తి కాగా...మళ్లీ రీవెరిఫికేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో మళ్లీ వాటి వడపోతకు మరికొంత సమయం పట్టొచ్చునని తెలుస్తోంది. కొత్తగా రెండున్నర లక్షల పింఛన్లు ఇవ్వాలని సర్కార్ సూత్రప్రాయంగా నిర్ణయించగా, మరో లక్ష ,లక్షన్నర దాకా జతచేసి మొత్తం నాలుగు లక్షల దాకా ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. అయితే వీటిని ఎప్పటి నుంచి ఇస్తారనే దానిపై పంచాయతీరాజ్‌శాఖ అధికారుల్లో స్పష్టత కొరవడింది. దసరా నాటికి కొత్త పింఛన్లు ఇస్తామంటూ చేసిన ప్రకటనలు ఆచరణకు నోచుకోలేదు. దీంతో మళ్లీ దీపావళి, ఇందిరాగాంధీ జయంతి (నవంబర్ 19) దాటితే డిసెంబర్ 7న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ మూడేళ్లపాలన పూర్తవుతున్న సందర్భంగా ఇచ్చే అవకాశాలున్నట్టు ఊహాగానాలు సాగుతున్నాయి.

2



"మూసీ" సాక్షిగా మురికి పనులు!!

- కబ్జా కోరల్లో మూసీ నది.. అధికారుల మౌనం!
- నిబంధనలు తుంగలో కుక్కి మట్టితో పూడ్చివేత!
- మోకిలా సర్వే నంబర్ల సాక్షిగా అక్రమ పర్వం అస్తవ్యస్తంగా మారుతున్న మూసీ ప్రవాహం • రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులపై ఆరోపణలు చర్యలు ఎప్పుడని ప్రశ్నిస్తున్న స్థానికులు

హైదరాబాద్ : మహానగరానికి చారిత్రాత్మక జీవనది అయిన మూసీ ఉనికి ఇప్పుడు పశ్చిమ రంగంలో తీవ్ర సంక్షోభంలో పడింది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలో రియల్ మాఫియా ఆకలికి సరిహద్దులు లేకుండా పోతున్నాయి. ప్రభుత్వాలు మూసీ పునరుజ్జీవనం, బ్యూటిఫికేషన్ అంటూ కోట్ల రూపాయల ప్రాజెక్టుల గురించి మాట్లాడుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం నదిని నిలువునా పూడ్చేసేందుకు రియల్టర్లు బరితెగించారు.

గతంలో జరిగిన ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ

ఇంతటి స్ఫూర్తి కనిపించలేదు

- కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ • పోలింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలని కేడర్‌కు సూచన • వృద్ధులు, వికలాంగులను పోలింగ్ కేంద్రాలకు తరలించాలని పిలుపు
- ప్రత్యర్థులు రెచ్చగొట్టినా సంయమనం పాటించాలని హితవు
- గతంలో కనీవినీ ఎరుగని స్ఫూర్తితో ఎన్నికలు జరుగుతున్నాయని వ్యాఖ్య

రాష్ట్రంలో నేడు జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ సరళిపై ముఖ్యమంత్రి చంద్రబాబు కూటమి పార్టీల ముఖ్య నేతలు, శ్రేణులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పోలింగ్ తీరుతెన్నులను సమీక్షిస్తూ, పోలింగ్ శాతం పెంచేందుకు పలు కీలక సూచనలు చేశారు. టెలీకాన్ఫరెన్సులో చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. "గతంలో జరిగిన ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇంతటి స్ఫూర్తి కన్పించలేదు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజలు ఓట్లు వేసేందుకు బారులు తీరడం శుభపరిణామం" అని ఆయన అన్నారు. అదే సమయంలో, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైన విషయాన్ని ప్రస్తావిస్తూ, ఓటర్లందరూ తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని నేతలకు



మిగతా 2లో

- ఆత్మకూరు అడవిలో నిందితుడి ఆచూకీ
- లొంగిపోవాల్సిందిగా కోరిన ప్రత్యేక బృందం పోలీసులు
- పోలీసులపైనే తిరుగుబాటు చేసిన నిందితుడు
- రాక్షసుడిపై కాల్పులు జరిపి అదుపులోకి
- అనంతరం పెద్దాస్పత్రికి తరలింపు
- అనంతపురం పోలీసులపై ప్రశంసలు

రాప్తాడు రాక్షసుడిపై పోలీసుల కాల్పులు



అనంతపురం : రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదిలో చదువుకుంటున్న విద్యార్థినులపై రంపంతో విచక్షణా రహితంగా దాడికి తెగబడ్డ రాక్షసుడిని ఆత్మకూరు అటవీ ప్రాంతంలో గుర్తించారు. లొంగిపోవాల్సిందిగా చేసిన విజ్ఞప్తులను పెడచెవినపెట్టి ఎదురు దాడికి దిగడంతో ప్రత్యేక బృందం పోలీసులు జరిపిన కాల్పుల్లో నిందితుడు హేమంత్ రెండు కాళ్లు తెబ్బతిన్నాయి. ఆ తరువాత అతన్ని పోలీసులు అనంతపురం ఆస్పత్రికి తరలించారు.

2



2లో

పులివెందులలో ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్.. రీపోలింగ్‌కు డిమాండ్

- పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు
- ఓటు వేయనన్న జగన్ తాను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందనుకుంటారని వెల్లడి
- రీపోలింగ్ జరిపితేనే ఓటు వేస్తానని స్పష్టీకరణ
- ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వ్యాఖ్యలు

ఏపీలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్.. అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో!

- ఏపీలో 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్
- సాయంత్రం 5 గంటలకు ముగిసిన పోలింగ్.. క్యూలో ఉన్నవారికి అవకాశం • నగరాల్లో తక్కువ, చిన్న పట్టణాల్లో అధిక పోలింగ్ శాతం నమోదు • మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు 48.03 శాతంగా వెల్లడి
- నవంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి



2లో



2లో

సిక్కు అల్లర్ల బాధితుల గాయాలపై కాంగ్రెస్ ఉప్పు జల్లుతోంది : అమిత్ షా ఫైర్

- కాంగ్రెస్‌పై, రాహుల్ గాంధీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధ్వజమెత్తారు.
- 1984 సిక్కు వ్యతిరేక అల్లర్లలో వేదాది మంది సజీవ దహనం అయ్యారని ఆరోపించారు.

జ్ఞానేశ్ కచ్చితంగా జైలుకే- ఆయన లేకుంటే మోదీ, షాకు పదవులే లేవు!

- రైతులు, యువత, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు.
- వారి హక్కులను నిరాకరిస్తున్నారని, దేశ సంపద కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని ఆయన ఆరోపించారు.



2లో

పెన్షన్... టెన్షన్!!!



కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీ, మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ మేరకు పింఛన్ల మొత్తం పెంపుదల లేకపోయినా కనీసం కొత్తవైనా ఇస్తారని ఆశలో పేదలు ఉన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఖజానాకు కటకటగా ఉండడం, తీవ్రవర్షాభావ పరిస్థితులతో దానిపై మరింత ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో కొత్త పింఛన్లు ఇస్తే ప్రతినెలా అదనపు భారం తడిసిమోపెడు అవుతుందని ప్రభుత్వవర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఇస్తున్న చేయూత పింఛన్ల కోసం ఏడాదికి రూ.12,000 కోట్లు (నెలకు రూ.వెయ్యికోట్ల చొప్పున) ఖర్చుచేస్తుండగా...మరో రెండున్నర లక్షల కొత్త పింఛన్లకు మరింత భారం పడనుంది.

నెరవేరని హామీలు

గత జూన్ 2 (2026) నుంచి కొత్త పింఛన్లు ఇవ్వనున్నట్టు గతంలో ప్రభుత్వం ప్రకటించింది. ప్రథమ ప్రాధాన్యం కింద వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు, వృద్ధులకు ఇస్తామని ప్రకటించినా, అది కార్యరూపం దాల్చలేదు. రాష్ట్రంలోని తలసేమియా, సికిల్‌సెల్ ఎనీమియా బాధితులందరికీ ఆగస్టు 15 నుంచి పింఛన్లు పంపిణీ చేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు ఇంకా ఆచరణకు నోచుకోలేదు. సీఎం ములుగు జిల్లా పర్యటన సందర్భంగా కొందరు కొత్త లబ్ధిదారులకు ప్రతీకాత్మకంగా పంపిణీ పత్రాలు అందజేశారే తప్ప...రాష్ట్రంలోని వితంతు, ఒంటరి మహిళలు, నేత, గీత కార్మికులందరికీ సంతృప్తికర స్థాయిలో పింఛన్లు మంజూరు చేయాలని సీఎం ఇచ్చిన మౌఖిక ఆదేశాలు పూర్తిస్థాయిలో అమలు కాలేదు. పండ్రాగస్టు నుంచే రెండున్నర లక్షల కొత్త పింఛన్ల పంపిణీకి చర్యలు చేపడుతున్నట్టు గతంలోనే పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా వెల్లడించారు. ఈ ఆగస్ట్ 15 గడువు దాటాక...దసరా నుంచి కొత్త పింఛన్లు ఇవ్వనున్నట్టు ప్రకటించారు. అయితే దసరా పండుగ గడిచి పదిరోజులు దాటినా వీటి మంజూరు విషయంలోఎలాంటి కదలిక కనిపించడం లేదు.

అధికారుల్లో కొరవడిన స్పష్టత:

కొత్త చేయూత పింఛన్ల కోసం పేదలకు ఎదురుచూపులు తప్పడం లేదు. వివిధ కేటగిరీల వారీగా దాదాపు ఆరులక్షల దరఖాస్తులు అందాయి. మెజారిటీ జిల్లాల్లో క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తి కాగా...మళ్లీ రీవెరిఫికేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

దీంతో మళ్లీ వాటి వడపోతకు మరికొంత సమయం పట్టొచ్చునని తెలుస్తోంది. కొత్తగా రెండున్నర లక్షల పింఛన్లు ఇవ్వాలని సర్కార్ సూత్రప్రాయంగా నిర్ణయించగా, మరో లక్ష ,లక్షన్నర దాకా జతచేసి మొత్తం నాలుగు లక్షల దాకా ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. అయితే వీటిని ఎప్పటి నుంచి ఇస్తారనే దానిపై పంచాయతీరాజ్‌శాఖ అధికారుల్లో స్పష్టత కొరవడింది.

దసరా నాటికి కొత్త పింఛన్లు ఇస్తామంటూ చేసిన ప్రకటనలు ఆచరణకు నోచుకోలేదు. దీంతో మళ్లీ దీపావళి, ఇందిరాగాంధీ జయంతి (నవంబర్ 19) దాటితే డిసెంబర్ 7న రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ మూడేళ్లపాలన పూర్తవుతున్న సందర్భంగా ఇచ్చే అవకాశాలున్నట్టు ఊహాగానాలు సాగుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల హామీ, మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీ మేరకు పింఛన్ల మొత్తం పెంపుదల లేకపోయినా కనీసం కొత్తవైనా ఇస్తారని ఆశలో పేదలు ఉన్నారు.

ఇప్పటికే ప్రభుత్వ ఖజానాకు కటకటగా ఉండడం, తీవ్రవర్షాభావ పరిస్థితులతో దానిపై మరింత ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో కొత్త పింఛన్లు ఇస్తే ప్రతినెలా అదనపు భారం తడిసిమోపెడు అవుతుందని ప్రభుత్వవర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఇస్తున్న చేయూత పింఛన్ల కోసం ఏడాదికి రూ.12,000 కోట్లు (నెలకు రూ.వెయ్యికోట్ల చొప్పున) ఖర్చుచేస్తుండగా...మరో రెండున్నర లక్షల కొత్త పింఛన్లకు మరింత భారం పడనుంది.

రాప్తాడు రాక్షసుడిపై పోలీసుల కాల్పులు

లొంగిపొమ్మంటే ఎదురు దాడికి దిగి.. రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోకి బలవంతంగా ప్రవేశించి తరగతి గదిలో చదువుకుంటున్న ఓ విద్యార్థినిపై రంపంతో విరుచుకుపడిన రాక్షసుడు.. అడ్డొచ్చిన మరో విద్యార్థినిపైనా దాడికి తెగబడ్డాడు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తేరుకునేలోగానే నిందితుడు అక్కడి నుంచి క్షణాల్లో పారిపోయాడు. ఈ ఘటనను రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్, హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాలతో ఎస్పీ జగదీశ్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. నిందితుడి కోసం గాలింపు ముమ్మరం చేశారు. ఆత్మకూరు అటవీ ప్రాంతంలో నిందితుడు ఉన్నట్లు పసిగట్టిన ప్రత్యేక పోలీసు బృందం ఆదివారం సాయంత్రం అక్కడికి చేరుకుంది. లొంగిపోవాల్సిందిగా పోలీసులు పదేపదే కోరారు. అయితే నిందితుడు లొంగకపోగా.. పోలీసులపైనా ఎదురు దాడికి దిగాడు. దీంతో రాప్తాడు సీఐ గాయపడ్డారు. ఆత్మరక్షణ కోసం పోలీసులు జరిపిన కాల్పుల్లో నిందితుడు హేమంత్ రెండు కాళ్లు దెబ్బతిన్నాయి. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకొని అనంతపురంలోని పెద్దాస్పత్రికి తరలించారు. ఎస్పీ జగదీశ్ కూడా ఆస్పత్రికి చేరుకున్నారు. ఆ తరువాత ఆయన విలేకర్లతో మాట్లాడారు.

అసలేం జరిగిందంటే.. రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి గదిలోకి మారణాయుధంతో ప్రవేశించిన హేమంత్ అనే రాక్షసుడు ఓ విద్యార్థినిపై రంపంతో విరుచుకుపడ్డాడు. శరీరంపై ఇష్టమొచ్చినట్లు దాడి చేయడంతో తరగతి గది మొత్తం రక్తం చిందింది. పుస్తకాలు, ఇతర పరికరాలన్నీ రక్తంతో తడిసి భీతావహ పరిస్థితిని తలపించింది. అడ్డుకోబోయిన మరో విద్యార్థినైనా అదే మారణాయుధంతో నిందితుడు దాడి చేయడంతో ఇతర విద్యార్థులు, ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురై ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కేకలు వేస్తూ బయటకు వచ్చేశారు. ఆ తరువాత నిందితుడు దర్జాగా అక్కడి నుంచి బైక్ లో మాయమయ్యాడు. ఈ ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. గాయపడ్డ విద్యార్థినులను అనంతపురం ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన విద్యార్థినిని బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలను ప్రభుత్వమే అందిస్తోంది. కాగా ఈ ఘటన అనంతరం అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రజాగ్రహం పెల్లుబికింది. నిందితుడిని ఎన్కౌంటర్ చేయాలని ప్రజలు, విద్యార్థులు, పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా తీర్పును వదిలిపెట్టాలని కూడా కోరారు.

అనంతపురం పోలీసుల పని తీరుపై ప్రశంసల జల్లు..

రాప్తాడు ఘటనలో నిందితుడు హేమంత్ను 48 గంటలు గడవకనే గుర్తించి, లొంగిపోవాల్సిందిగా పోలీసులు చేసిన విజ్ఞప్తిని నిందితుడు పెడచెవిన పెట్టడంతో పాటు ఎదురు దాడికి దిగడం, ఆత్మరక్షణ కోసం పోలీసులు చేసిన ఎదురు కాల్పుల్లో నిందితుడి కాళ్లకు గాయాలైన వెంటనే అదుపులోకి తీసుకోవడంపై రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల పని తీరుపై ప్రశంసలు కురిపిస్తున్నారు. రాక్షసుడిపై విజయంగా తమకు దీపావళి ముందే వచ్చిందంటూ రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు సామాజిక మాధ్యమాల్లో తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తుండడం అందరిలో ఆనందాన్ని నింపింది.

"మూసీ" సాక్షిగా మురికి పనులు!!!



మూసీ నది పునరుజ్జీవనం పేరుతో ప్రభుత్వం ప్రక్షాళన కార్యక్రమాలు చేపడుతుండగా, మరోవైపు నది ప్రవాహ మార్గం, బఫర్ జోన్‌లో విచ్చలవిడిగా మట్టి నింపడం, కబ్జాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మోకిలా గ్రామ పరిధిలోని రెవెన్యూ సర్వే నంబర్లు203, 204, 205, 206లో మూసీ బఫర్ జోన్‌లో భారీగా మట్టి నింపి నది ప్రవాహ మార్గానికి అడ్డంకి కల్పిస్తున్నట్లు ఆరోపణలు వెలువడుతున్నాయి. ఈ ఘటన మూసీ పునరుజ్జీవన ప్రక్రియలో అధికార యంత్రాంగం ఎంతవరకు సమన్వయంగా పనిచేస్తోందనే ప్రశ్నను తీవ్రంగా లేవనెత్తుతోంది.

నిబంధనలకు విరుద్ధంగా మట్టితో పూడ్చివేత! :

మోకిలా గ్రామ పరిధిలో మూసీ నది పక్కన ఉన్న బఫర్ జోన్‌లో పెద్ద ఎత్తున మట్టి నింపుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నది ప్రవాహ మార్గం సహజంగా ఉండాల్సిన చోట మట్టి పేర్చడం వల్ల వర్షాకాలంలో నీరు ప్రవహించే వెడల్పు తగ్గిపోతుందని, దీంతో పరిసర ప్రాంతాల్లో వరద ప్రమాదం పెరిగే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ నిబంధనల ప్రకారం నది పరివాహక ప్రాంతాల్లో, బఫర్ జోన్లలో ఎలాంటి శాశ్వత లేదా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టకూడదు. కనీసం మట్టి తోలి నది రూపురేఖలను మార్చడానికి వీల్లేదు.

కానీ, మోకిలా రెవెన్యూ పరిధిలో రియల్టర్ల దూకుడుకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. చుట్టుపక్కల ఉన్న సహజ వాగులు, చెరువుల నుంచి వచ్చే వర్షపు నీరు మూసీ నదిలోకి వెళ్లకుండా నది గర్భంలోనే అడ్డుగా పెద్ద ఎత్తున మట్టిని నింపేశారు. సుమారు 300 మీటర్ల పొడవునా నది ప్రవాహ మార్గాన్ని పూడ్చివేయడంతో, రానున్న రోజుల్లో స్వల్ప వర్షాలకే చుట్టుపక్కల గ్రామాలు, పంట పొలాలు ముంపునకు గురయ్యే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

మూసీ నది పరిరక్షణ కోసం నది సరిహద్దుల నుంచి 50 మీటర్ల బఫర్ జోన్‌ను ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రాంతంలో కొత్త లేఅవుట్లు, భవన నిర్మాణాలు, అభివృద్ధి కార్యకలాపాలకు అనుమతులు ఇవ్వకూడదని జిహెచ్‌ఏంసి సూచించింది. అయితే, ఈ నిబంధనలు ఇలా ఉండగా, మోకిలా పరిధిలో మాత్రం మట్టి నింపడం ద్వారా నది ప్రవాహ మార్గాన్నే మార్చే ప్రయత్నం జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మోకిలా సర్వే నంబర్ల సాక్షిగా సాగుతున్న అక్రమ పర్వం.. :

మోకిలా గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 203, 204, 205, 206లు నేరుగా మూసీ నది ప్రవాహ మార్గానికి ఆనుకుని ఉన్నాయి. వర్షపు నీరు సహజ వాగులు, చెరువుల గుండా ప్రవహించి మూసీలోకి చేరడానికి ఇవి అత్యంత కీలకమైన పాయింట్లు. అయితే, ఈ సర్వే నంబర్లలోని భూములను వాణిజ్య పరంగా వాడుకునేందుకు, విల్లాలు, పెద్ద పెద్ద వెంచర్లు వేసేందుకు రియల్టర్లు పక్కా ప్లాన్ ప్రకారం నదిని కబ్జా చేస్తున్నారు. రాత్రికి రాత్రే వందలాది టిప్పర్ల ద్వారా మట్టిని, నిర్మాణ వ్యర్థాలను తెచ్చి నది అంచుల్లో కుమ్మరిస్తున్నారు. నది సహజ సిద్ధమైన వెడల్పును కుదించి, ప్రవాహ దిశను మార్చేలా సాగుతున్న ఈ ఘోరంపై స్థానికులు, పర్యావరణ ప్రేమికులు గుండెలు బాదుకుంటున్నారు.

కనిపించని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు.. :

నది పరిరక్షణ, నీటి వనరుల రక్షణే ధ్యేయంగా పనిచేయాల్సిన ఇరిగేషన్ (నీటి పారుదల)శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అసలు కనిపించడమే లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తున యంత్రాలతో నదిలోకి మట్టిని తోలుతుంటే, ఉన్నతాధికారులకు సమాచారం లేదా? లేక తెలిసి కూడా కళ్లు మూసుకున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అటు రెవెన్యూ అధికారులు, ఇటు ఇరిగేషన్ అధికారులు పరస్పరం బాధ్యతలు నెట్టేసుకుంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప, కబ్జాలను అడ్డుకోవడంలో ఘోరంగా విఫలమ య్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలను ఉల్లం ఘించి నదిని పూడ్చుతున్న రియల్టర్లకు, కొంతమంది అధికారు లకు అంతర్గత ఒప్పందాలు, భారీగా చేతులు మారిన ముడుపుల వ్యవహారాలు ఉన్నాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

అస్తవ్యస్తంగా మారుతున్న మూసీ ప్రవాహం.. :

సహజ సిద్ధంగా ప్రవహించే మూసీ నది మార్గాన్ని మట్టితో పూడ్చడం వల్ల నది వెడల్పు తగ్గిపోతోంది. ఇది కేవలం శంకర్‌పల్లి పరిధిలోనే కాకుండా, ఇక్కడి నుంచి దిగువకు వెళ్లే హైదరాబాద్ నగర పరివాహక ప్రాంతాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. గతంలో వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మూసీ పునరుజ్జీవనం గురించి మాట్లాడుతుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం రియల్టర్లు నదిని కనుమరుగు చేసేలా వ్యవహరిస్తున్నారు. మోకిలా పరిధిలో వరద నీరు వెళ్లే మార్గాలు మూసుకుపోతే, వర్షాకాలంలో గండ్లు పడి పెద్ద ఎత్తున ఆస్తి, ప్రాణ నష్టం సంభవించే అవకాశం ఉందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు.

చర్యలు ఎప్పుడు.. ? స్థానికుల డిమాండ్.. :

మా కళ్ల ముందే నదిని మట్టితో పూడ్చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారు? అంతా అయిపోయాక నోటీసులు ఇస్తారా? అని స్థానిక ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, హైడ్రా బృందాలు, కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి శంకర్‌పల్లి మండలంలోని మోకిలా గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్లు 203, 204, 205, 206లలో జరిగిన కబ్జాలపై తక్షణమే విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమంగా వేసిన మట్టిని తొలగించి, నది సహజ ప్రవాహానికి అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చివేయాలని, ఇందుకు కారణమైన రియల్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు. అలాగే, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటేనే మూసీ నదికి రక్షణ దొరుకుతుందని స్పష్టం చేస్తున్నారు.

హైకోర్టు ఆదేశాలే ఆధారం.. మూసీ పరిరక్షణకు చట్టబలం! :

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి 2024 నవంబర్ 12న జారీ చేసిన ఉత్తర్వులు మూసీ నది పరిరక్షణ, నది పరిధిలోని ఆక్రమణల అంశంలో కీలకమైనవిగా పేర్కొనబడుతున్నాయి. నదీ ప్రవాహానికి ఆటంకం కలిగించే చర్యలు, బఫర్ జోన్ నిబంధనల ఉల్లంఘనలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ అంశం ముందుకు తెస్తోంది. మోకిలా పరిధిలోని మూసీ నది సమీపంలో మట్టి నింపడం, బఫర్ జోన్ ఆక్రమణలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, కోర్టు ఉత్తర్వులు వర్తించే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఏపీలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్..

అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో!

ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్) ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరిపి, ఫలితాలను వెల్లడించనున్నారు. రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే 8 చోట్ల చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మిగిలిన స్థానాలకు ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. నిర్దేశిత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిల్చున్న ఓటర్లందరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఈ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 99 లక్షల మంది ఓటర్లు అర్హత పొందగా, 11,000 పైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.

ఓటింగ్ సరళి.. ఆసక్తికర గణాంకాలు

ఈ ఎన్నికల్లో ఓటింగ్ సరళి విభిన్నంగా కనిపించింది. ప్రధాన నగరాల్లో ఓటర్లు ఓటు వేయడానికి పెద్దగా ఆసక్తి చూపకపోగా, చిన్న పట్టణాలు, మున్సిపాలిటీల్లో మాత్రం ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు పోలింగ్ శాతం 48.03%గా నమోదైంది. ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి చోట్ల పోలింగ్ మందకొడిగా సాగింది. అదే సమయంలో చిన్న పట్టణాల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటల వరకు తుది పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉంది.

కొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని, రీపోలింగ్ నిర్వహించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. ఒంగోలులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. పాలకొండలో ఓ నవ వధువు పెళ్లి దుస్తుల్లోనే పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. మొత్తం మీద, పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు నవంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపుపైనే ఉంది.

పులివెందులలో ఓటు వేయకుండానే వెనుదిరిగిన జగన్.. రీపోలింగ్‌కు డిమాండ్

కడప జిల్లా పులివెందులలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ అధినేత జగన్ తన ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. పులివెందులలో ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామికంగా మారిందని, అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. రీపోలింగ్ నిర్వహిస్తేనే తాను ఓటు వేస్తానని స్పష్టం చేశారు.

పులివెందులలోని పోలింగ్ కేంద్రానికి వచ్చిన జగన్, అక్కడ నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "నేను ఓటు వేయను. ఒకవేళ నేను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందని, అంతా సవ్యంగా ఉందని ప్రజలు అనుకుంటారు. కానీ ఇక్కడ ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోంది. పులివెందులలో ఎన్నికలు రద్దు చేసి, రీపోలింగ్ పెడితేనే వచ్చి ఓటేస్తాను. రాష్ట్రంలో ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో ప్రజలకు తెలియాలి. ఇవాళ ఓటు పోతుంది.. రేపు మీ ఆస్తులే పోతాయి. ఎన్నికల సంఘం, ఎన్నికల అధికారులు చంద్రబాబు చేతిలో తోలుబొమ్మలు" అని ఆయన విమర్శించారు.

ప్రజాస్వామ్యంపై దాడి జరిగిందన్న జగన్

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని దాదాపు 80 పోలింగ్ బూత్‌లకు గాను, 70కి పైగా బూత్‌లలోకి తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ కార్యకర్తలు రానివ్వలేదని జగన్ ఆరోపించారు. తెల్లవారుజాము నుంచే టీడీపీ వర్గీయులు బూత్‌లను తమ అధీనంలోకి తీసుకున్నారని, ఓటర్లను అడ్డుకుని, ఓటరు స్లిప్పులు లాక్కున్నారని మండిపడ్డారు. కొన్నిచోట్ల ఓటర్లను వెనక్కి పంపి, వారి ఓటు ముందే పడిపోయిందని చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో తమ పార్టీ ఏజెంట్ సునందపై దాడి చేయడంతో ఆమె చేతికి గాయమైందని తెలిపారు.

ఈ దౌర్జన్యాలపై పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారని, ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించిన తమ పార్టీ నేతలు, అభ్యర్థులపై లాఠీఛార్జ్ చేశారని జగన్ ఆరోపించారు. ఘటనలను చిత్రీకరిస్తున్న మీడియా ప్రతినిధులపై కూడా దాడులు జరిగాయని విమర్శించారు.

ఆర్వో కార్యాలయం ఎదుట దీక్ష

పోలింగ్ కేంద్రం నుంచి నేరుగా రిటర్నింగ్ అధికారి (ఆర్వో) కార్యాలయానికి చేరుకున్న జగన్, తమ పార్టీకి చెందిన సుమారు 70 మంది పోలింగ్ ఏజెంట్లతో కలిసి అక్కడే బైఠాయించి నిరసన దీక్ష చేపట్టారు. జరిగిన అక్రమాలు, దౌర్జన్యాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బూత్ కబ్జా, రిగ్గింగ్‌కు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్ ఆధారాలతో సహా ఆర్వోకు ఆయన లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఎన్నికల సంఘం పనితీరుపై తీవ్ర విమర్శలు చేశారు. "ఈ ఎన్నికల నిర్వహణ తీరు చూస్తే వ్యవస్థలో సంస్కరణలు ఎంత అవసరమో అర్థమవుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎవరి చేతుల్లో ఉందో అందరికీ తెలుసు" అని వ్యాఖ్యానించారు. తాను ఒక్క పిలుపు ఇచ్చి ఉంటే ఎన్నికలు ఆగిపోయేవని, కానీ ప్రజాస్వామ్య నిబంధనలకు గౌరవం ఇచ్చి సంయమనం పాటించానని అన్నారు. ఈ అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్క అధికారి భవిష్యత్తులో విచారణ ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఇలాంటి అక్రమాలే జరిగాయని వైసీపీ నేతలు ఆరోపించారు.

గతంలో జరిగిన ఏ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇంతటి స్ఫూర్తి కనిపించలేదు: నేతలతో చంద్రబాబు

సూచించారు. "కొంత మంది వృద్ధులు, వికలాంగులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేకపోవచ్చు. అలాంటి వారిని గుర్తించి, సమన్వయంతో కేంద్రాలకు తీసుకురావాలి. ఎన్నికల నిబంధనలను పాటిస్తూనే పోలింగ్ శాతం పెరిగేలా చూడాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులకు చంద్రబాబు పలు జాగ్రత్తలు సూచించారు. "ప్రత్యర్థులు రెచ్చగొట్టేలా కుట్ర కోణంలో వ్యవహరిస్తారు. మన శ్రేణులు సంయమనం పాటించాలి. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే ఎన్నికల అధికారులు, పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

సిక్కు అల్లర్ల బాధితుల గాయాలపై కాంగ్రెస్ ఉప్పు జల్లుతోంది : అమిత్ షా ఫైర్

దిల్లీ నిరసనల వేళ కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల వార్షికోత్సవం నాడు దిల్లీలో రాజకీయ ర్యాలీని నిర్వహించడం ద్వారా హస్తం పార్టీ బాధితుల గాయాలపై ఉప్పు జల్లుతోందని ఆరోపించారు. 1984 నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టడం ద్వారా జరిగిన అల్లర్లలో దిల్లీలో వేలాది మంది సిక్కులు దారుణంగా హత్యకు గురయ్యారని విమర్శించారు. 1984లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన హింసాకాండలోని భయానక పరిస్థితులను చండీగఢ్‌లోని ఓ సభలో ప్రసంగిస్తూ షా గుర్తుచేసుకున్నారు.

'కాంగ్రెస్ నాయకులు మాత్రమే సిక్కు హింసాకాండను అలా వర్ణించగలరు'

"1984 నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టడం వల్ల జరిగిన అల్లర్లలో దిల్లీలో వేలాది మంది సిక్కులు దారుణంగా హత్యకు గురయ్యారు. వేలాది మంది సజీవ దహనం అయ్యారు. చాలా మంది సిక్కులు తమ సర్వస్వాన్ని కోల్పోయి పరారయ్యారు. ఎంతో మంది పిల్లలు అనాథలయ్యారు. చాలా మంది మహిళలు వితంతువులయ్యారు. 1984లో జరిగిన సిక్కుల ఊచకోత అనంతరం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ఒక ప్రకటన చేశారు. దాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను. 'ఒక పెద్ద చెట్టు కూలినప్పుడు భూమి కంపించడం సహజమే' అని రాజీవ్ వ్యాఖ్యానించారు. వేలాది మంది సిక్కుల దారుణ మారణకాండను కాంగ్రెస్ నాయకులు మాత్రమే ఆ విధంగా వర్ణించగలరు."

సిక్కు అల్లర్ల బాధితులకు మేం న్యాయం చేశాం : అమిత్ షా

1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధితులకు న్యాయం చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకున్న చర్యలను అమిత్ షా ప్రస్తావించారు. ఈ అల్లర్లకు కారకులైన కీలక దోషులను తమ సర్కార్ చట్టం ముందు నిలబెట్టిందని అన్నారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిక్కు వ్యతిరేక అల్లర్లకు పాల్పడిన వారిపై ఉన్న కేసులన్నింటినీ తిరిగి తెరిచిందని గుర్తు చేసుకున్నారు. అలాగే బాధితులకు ఒక్కొక్కరికీ రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందించిందని వివరించారు. అంతేకాకుండా ఈ అల్లర్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నాయకులను జైలుకు పంపేలా చర్యలు చేపట్టిందని తెలిపారు. ఒక రాజకీయ పార్టీ (కాంగ్రెస్‌నుద్దేశించి) ఇంతటి దారుణమైన అల్లర్లను ప్రేరేపించడం దేశ చరిత్రలో ఎప్పుడూ జరగలేదని మండిపడ్డారు. ఇక ముందు కూడ

జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటంలో మేమంతా సైనికులమే పనిచేస్తాం









వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని కావాలి..

అందుకు మేమంతా కష్టపడతాం జగ్గారెడ్డి

సమస్త ప్రక్షలనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 1 నవంబర్ 2026రాహుల్ గాంధీ ప్రధాని అయ్యేవరకు కార్యకర్తలమంతా పనిచేస్తాందేశ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే ఇందిరమ్మ పాలన మళ్లీ రావాలిరాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే ఆ కల నెరవేరుతుంది

బీజేపీ చేస్తున్న ఓట్ చోరీకి వ్యతిరేకంగా, దేశ ప్రజల హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారు రామ్ లీలా మైదానంలో జరిగిన బహిరంగ సభ ను కార్యకర్తలు, ప్రజలతో కలిసి ప్రత్యక్ష ప్రసారం చూసిన జగ్గారెడ్డి కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోరుతూ రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి అండగా ఉంటామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయ్యేవరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త నిరంతరం పనిచేయాలని పిలుపునిచ్చారు.ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన బహిరంగ సభ ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించేందుకు ఆదివారం సంగారెడ్డి పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జగ్గారెడ్డి భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో కలిసి ఆయన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. ర్యాలీ ప్రారంభం నుంచి బహిరంగ సభలో నేతల ప్రసంగాల వరకు ఆకాంక్షించారు. యువత, మహిళలు, రైతులు సంతోషంగా ఉండాలన్నా, దేశ ప్రజలకు భద్రత కలగాలన్నా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని అన్నారు. ఆ లక్ష్యం నెరవేరేవరకు కార్యకర్తలు పోరాటాన్ని ఆపవద్దని పిలుపునిచ్చారు.

తిలకించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ 'ఓట్ల చోరీ'కి పాల్పడిందని ఆరోపించారు. ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ పోరాడుతున్నారని పేర్కొన్నారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా కోసం ఆయన సాగిస్తున్న పోరాటానికి మద్దతుగా తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాహుల్‌కు తోడుగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ముందుకు కదులుతున్నారని అన్నారు.

దేశ ప్రజల కోసం రాహుల్ గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు మరువలేనివని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఇందిరాగాంధీ హయాంలో మాదిరిగా పేదలు సంతోషంగా జీవించే పాలన మళ్లీ రావాలని

తన భార్య నిర్మలతో పాటు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ సభకు వెళ్లారని, తాను సంగారెడ్డిలో ప్రజలు, కార్యకర్తలతో కలిసి నేతల ప్రసంగాలను విన్నానని జగ్గారెడ్డి తెలిపారు. దేశ ప్రజలకు రాహుల్ గాంధీ హృదయంలో శాశ్వత స్థానం ఉంటుందని , వారి సంక్షేమం కోసమే ఆయన పోరాడుతున్నారని పేర్కొన్నారు.

ఒకే ఇంట్లో 30 పాములు, 100 సర్పాల గుడ్లు- భయాందోళనలో కుటుంబ సభ్యులు!



ఏదైనా ఇంట్లో ఒకసారి లేదా రెండు సార్లు పాములు కనిపించడం సహజమే. ఇంటి చుట్టూ పరిసరాల కారణంగా, లేదంటే చెట్లు వల్ల సర్పాలు నివాస ప్రాంతంలోకి వచ్చేస్తుంటాయి. అయితే ఉత్తర్‌ప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లోని ఓ ఇంట్లో మాత్రం అందుకు భిన్నం. ఆ ఇంట్లోకి సర్పాలు పదే పదే వచ్చేస్తున్నాయి. అంతేకాకుండా గుడ్లు పెట్టేస్తున్నాయి. దీంతో ఆ ఇంటి వాళ్లు, గామస్థులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఆ విష సర్పాలు తమను కాటేస్తాయని భయపడుతున్నారు.

అసలేం జరిగిందంటే?

బాగ్‌పత్‌లోని కహార్కా గ్రామానికి చెందిన కపిల్ త్యాగి ఇంట్లో గత ఎనిమిదేళ్లుగా పాములు కనిపిస్తున్నాయి. అయితే గత వారం రోజులుగా కపిల్ ఇంట్లో కనిపించే సర్పాల సంఖ్య భారీగా పెరిగింది. కేవలం ఈ ఏడు రోజుల్లోనే సుమారు 30 పాములను పట్టుకుని అడవిలో వదిలేశారు. తాజాగా 100 పాము గుడ్లు కూడా ఆ ఇంట్లో బయటపడటంతో కపిల్ కుటుంబంతో పాటు గ్రామస్థులందరూ తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దీంతో కహార్కాలోని ఈ పాముల నిలయం ఇప్పుడు చుట్టుపక్కల గ్రామాల్లో చర్చనీయాంశమైంది.

తమ ఇంట్లో తరచుగా పాములు కనిపించడం పట్ల తీవ్ర భయాందోళన చెందుతున్నామని కపిల్ త్యాగి తెలిపారు. ఈ సర్పాలు నాగుపాము (కోబ్రా) జాతికి చెందినవని అన్నారు. గత ఎనిమిదేళ్లుగా తమ ఇంట్లో పాములు కనిపిస్తున్నాయని చెప్పారు. మొదట్లో సర్పాలు ఇంట్లో కనిపించడాన్ని సాధారణ విషయంగానే పరిగణించామని పేర్కొన్నారు. ఆ పాములను పట్టి అడవిలో వదిలేసేవాళ్లమని వెల్లడించారు. అయితే గత వారం రోజులుగా తమ ఇంట్లో ప్రతిరోజూ పాములు కనిపిస్తుండడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు భయపడుతున్నారని వివరించారు. గత ఏడు రోజుల్లోనే 30 నాగు పాములను పట్టుకుని అడవిలో వదిలేసినట్లు స్పష్టం చేశారు.

బయటపట్ట 100 పాముల గుడ్లు

ఇంట్లోకి పాములు రావడం ఆగకపోవడంతో కపిల్ తన నివాసాన్ని తవ్వించాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఇల్లు తవ్వుతుండగా సుమారు 100 పాము గుడ్లు బయటపడ్డాయి. ఈ ఘటన కపిల్ కుటుంబం ఆందోళనను మరింత పెంచింది. మరోవైపు ప్రతిరోజూ చిన్న నాగుపాములు బయటపడుతుండటంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. తమ భద్రత కోసం కపిల్ కుటుంబ సభ్యులు రాత్రంతా మేల్కొనే ఉంటున్నారు. ఎప్పుడు ఏ పాము తమను కాటేస్తుందనోనని భయంతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

పోలీసులు, ఫారెస్ట్ అధికారులకు సమాచారం

తమ ఇంట్లో అధిక సంఖ్యలో పాముల కనిపించడంపై పోలీసులకు, అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు కపిల్ త్యాగి కుటుంబ సభ్యులు. ఈ సమాచారం అందుకున్న వెంటనే అటవీ శాఖ బృందం కహార్కా గ్రామంలోని కపిల్ త్యాగి ఇంటికి చేరుకుందని డీఎఫ్ఓ (ణఖీూ) వినోద్ కుమార్ తెలిపారు. ఇంట్లో ఉన్న పాములన్నింటినీ సురక్షితంగా పట్టుకుని, అడవిలో వదిలిపెట్టారని అన్నారు. అయితే జాగ్రత్తగా ఉండమని కపిల్ కుటుంబ సభ్యులకు అటవీ శాఖ అధికారులు సూచించారని వెల్లడించారు.

ఏసీలో ఐదు పాములు

కాగా, ఇటీవలే కేరళలోని తిరువనంతపురంలో ఓ ఇంట్లోని ఏసీలో ఐదు పాములు కనిపించిన ఘటన కలకలం రేపింది. శ్రీకార్యం ప్రాంతానికి చెందిన మాధవ్ ఆఫీస్ నుంచి ఇంటికి వచ్చాడు. అనంతరం బెడ్‌రూమ్ తలుపు తెరిచి చూడగా గదిలోని ఏసీ కింద భాగంలో ఏదో కదులుతున్నట్లు అనిపించింది. దగ్గరకు వెళ్లి పరిశీలించగా చిన్న శబ్దాలు వచ్చాయి. అది పాము అని అనుమానించిన మాధవ్ వెంటనే సర్ప యాప్ సాయంతో అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చాడు. అక్కడకు చేరుకున్న స్నేక్ క్యాచర్ ఏసీ టెక్నీషియన్ సాయంతో దాన్ని ఓపెన్ చేశాడు. అందులో ఐదు పాములు కనిపించాయి. దాదాపు గంటన్నర పాటు శ్రమించి నాలుగింటిని బయటకు తీశాడు. ఓ సర్పం మాత్రం పైపు మార్గంలో బయటకు వెళ్లిపోయింది. అయితే, ఆ సర్పాలు విషపూరితం కాదని అధికారులు నిర్ధరించడంతో మాధవ్ కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఇంటికి ఆనుకొని చెట్టు కొమ్మలు ఉన్నాయని, ఏసీ పైపు మార్గం ద్వారా అవి లోపలికి ప్రవేశించి ఉండొచ్చని అధికారులు చెప్పారు.

రాహుల్ గాంధీ చలో ఢిల్లీ పిలుపు మేరకు,

శ్రీమతి టీ జీ

ఐ ఐ సి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి

కేంద్ర ప్రభుత్వం మెడల్ వంచి హక్కులు సాధించుకుంటాం సవాలు

విసిరిననిర్మల జగ్గారెడ్డి



సంగారెడ్డి నియోజకవర్గ సంగారెడ్డి జిల్లాలో ఉన్న ప్రజానీకా ఢిల్లీకి వెంట రామలీలా మైదాన్‌కు బయలుదేరిన ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి మస్కు నరసింహ రెడ్డి ప్రభు నర్సింలు రాజు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు పాల్గొన్నారు కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

గాలి పోచమ్మ ఆలయంలో మనోవర్ షాకీర్ కు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జెస్ రాజు 1నవంబర్ 2026సంగారెడ్డి పట్టణం రాజంపేట గాలి పోచమ్మ ఆలయంలో వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ యువ నాయకులు మున్వర్ షాకీర్ ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు ముస్లిం అయిన హిందూ అయినా ఒకరికొకరం తోడుగా నిలవాలని హిందువుల బాటలో నడుస్తానని మనోవర్ షాకీర్ అన్నారు ఆలయాలలో ఎట్లాంటి పూజలు పునస్కారాలు ఉన్న నాకు తెలిసిన వెంటనే వస్తానని ఆలయ కమిటీ సభ్యులకు తెలిపారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్ రెడ్డి



కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గుంతపల్లి సర్పంచ్ అనంత్ రెడ్డి

సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జి ఎస్ రాజు1నవంబర్ 2026బి ఆర్ ఎస్ మాజీ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కోకాపేటలోని కేటీఆర్ నివాసంలో ఆదివారం ఆయనను కలిసి తిరుపతి నుంచి తీసుకొచ్చిన శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా అనంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల కోసం పనిచేస్తూ తన వంతు సహకారాన్ని ప్రజలకు అందిస్తామన్నారు భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని యువత పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజల్లోకి వెళ్లి పార్టీ అధికారం లో ఉన్నపుడు ప్రజలకు చేసిన పనులను విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారని తెలిపారు

‘ఇరాన్ అణు కేంద్రాలను 10 నిమిషాల్లో పేల్చేస్తాం’- డొనాల్డ్ ట్రంప్



అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, అగ్రరాజ్యం అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌లో మిగిలి ఉన్న అణు కేంద్రాలను ధ్వంసం చేయడానికి అమెరికాకు కేవలం పది నిమిషాల సమయం సరిపోతుందని అన్నారు. ఇప్పటికే ఇరాన్ అణు కార్యక్రమాన్ని చాలా వరకు దెబ్బతీశామని, ఒకటి రెండు కీలక కేంద్రాలు మాత్రమే మిగిలి ఉన్నాయని చెప్పారు. అదే సమయంలో ఇరాన్ తమతో ఒప్పందం చేసుకోవాలని చూస్తోందని వెల్లడించారు.ఫ్లోరిడాలోని తన మార్-ఎ- లాగో నివాసంలో శనివారం హలోవీన్ వేడుకలు జరిగాయి. ఆ సమయంలో మాట్లాడిన ట్రంప్, ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా సైనిక చర్యల గురించి ప్రస్తావించారు. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన కీలక స్థావరాలను ఇప్పటికే దెబ్బతీశామని చెప్పారు. ఇంకా ఒకటి లేదా రెండు ప్రాంతాలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవాల్సి ఉందన్నారు. అవసరమైతే వాటిని కొన్ని నిమిషాల్లో మాత్రమే ధ్వంసం చేస్తామని చెప్పారు.

‘వెంటనే దాడుల చేయాల్సిన అవసరం లేదు’

ముఖ్యంగా భూగర్భంలో నిర్మించిన పికాక్స్ మౌంటెన్ వంటి కీలక కేంద్రాలను ప్రస్తావించారు. ఇరాన్‌పై వెంటనే మరోసారి దాడులు చేయాల్సిన అవసరం తమకు లేదని ట్రంప్ చెప్పడం గమనార్హం. ఇప్పటికే ఆ దేశ నౌకాదళం, వైమానిక దళం, గగనతల రక్షణ వ్యవస్థలను దెబ్బతీశామని పేర్కొన్నారు. సైనికుల పరికరాల తయారీ సామర్థ్యాన్ని కూడా చాలా వరకు తగ్గించామని అన్నారు. అణు కార్యక్రమాన్ని సైతం దెబ్బతీశామని పదేపదే చెప్పారు.

అయితే ఇరాన్‌తో చర్చలకు అవకాశం ఉందనే సంకేతాలను కూడా ట్రంప్ ఇచ్చారు. టెహ్రాన్ ఒప్పందం చేసుకోవాలని కోరుకుంటోందని చెప్పారు. కానీ ఆ దేశాన్ని పూర్తిగా నమ్మలేమని వ్యాఖ్యానించారు. గతంలో ఒప్పందాలు చేసుకున్న తర్వాత వాటి నుంచి వెనక్కి తగ్గిన సందర్భాలు ఉన్నాయని ఆరోపించారు. ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లో కూడా అణ్వాయుధాన్ని కలిగి ఉండకూడదని మరోసారి స్పష్టం చేశారు.

‘అవసరమైతే మాత్రం వెనుకాడం’

ఇక ఇరాన్‌పై మళ్లీ దాడులు చేస్తారా అని విలేకరులు ప్రశ్నించగా, ఆ ప్రశ్న అస్సలు సరైనది కాదన్నట్లు ట్రంప్ స్పందించారు. ఒకవేళ దాడులకు ఆదేశిస్తే ఆ విషయాన్ని ముందుగానే బయటపెడతానా అని ఆయన ప్రశ్నించారు. అంటే సైనిక చర్యకు సంబంధించిన నిర్ణయాన్ని ఇప్పుడే వెల్లడించబోనని స్పష్టం చేశారు. అవసరమైతే దాడులకు వెనుకాడబోమనే సంకేతాన్ని కూడా ఇచ్చారు.

మరోవైపు, అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా ఇరాన్‌తో చర్చలపై స్పందించారు. జార్జియాలో జరిగిన జీ20 విదేశాంగ మంత్రుల సమావేశం ముగిసిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. ఇరాన్‌తో చర్చలు ఎప్పుడూ ఆగిపోలేదని తెలిపారు. కొన్ని సందర్భాల్లో నేరుగా, మరికొన్ని సందర్భాల్లో మధ్యవర్తుల ద్వారా ఇరు దేశాల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయని చెప్పారు.

‘ఆ మద్దతు కూడా చర్చల్లో ముఖ్యమైన అంశమే’

అమెరికా భద్రతకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన పరిష్కారం లభిస్తే దౌత్యపరమైన ఒప్పందానికి సిద్ధంగా ఉన్నామని రూబియో తెలిపారు. ఇరాన్ అణు కార్యక్రమంతోపాటు ప్రాంతీయ సాయుధ సంస్థలకు ఆ దేశం అందిస్తున్న మద్దతు కూడా చర్చల్లో ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు. అవసరమైతే సైనిక లక్ష్యాలను చేరుకునే సామర్థ్యం అమెరికాకు ఉందని, కానీ తదుపరి చర్యలపై ట్రంప్ ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.

ఇదిలా ఉంటే, ఇరాన్‌పై తదుపరి సైనిక చర్యల విషయంలో అమెరికా ఉన్నతస్థాయిలో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఫోన్‌లో మాట్లాడినట్లు ‘ది వాల్ స్ట్రీట్ జర్నల్’ వెల్లడించింది. అంతకుముందు వారంలో వైట్‌హౌస్‌లో సైనిక ఉన్నతాధికారులతో కూడా ట్రంప్ సమావేశమైనట్లు తెలిపింది. ఇరాన్‌పై మళ్లీ పెద్ద ఎత్తున సైనిక చర్యలు చేపట్టాల్సి వస్తే ఎలాంటి వ్యూహం అనుసరించాలనే అంశంపై చర్చించినట్లు పేర్కొంది.

‘ఖతార్ మధ్యవర్తుల ద్వారా లేఖ’

అటు ఇరాన్ కూడా అమెరికాతో చర్చల విషయంలో కొన్ని సంకేతాలు ఇస్తోంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పంపిన లేఖ తమకు అందిందని ఇరాన్ భద్రతా అధికారి మొహ్సేన్ రెజయీ తెలిపారు. ఖతార్ మధ్యవర్తుల ద్వారా ఆ లేఖ అందినట్లు చెప్పారు. అమెరికా వైఖరిలో మార్పు కనిపిస్తోందని, ఇది తమ ప్రజలు సాధించిన విజయానికి సంకేతమని వ్యాఖ్యానించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ కూడా అమెరికా చర్చలకు ప్రయత్నించడం సానుకూల పరిణామమని పేర్కొన్నారు.

వాషింగ్టన్ పంపిన లేఖలను పరిశీలించామని, మధ్యవర్తులతో సంప్రదింపుల కోసం తమ సహాయకుడు దోహాకు వెళ్లారని వెల్లడించారు. జేడీ వాన్స్ నేతృత్వంలో జరపాలనే ప్రతిపాదన ఉందని ‘ది న్యూయార్క్ టైమ్స్’ తెలిపింది. ఆ చర్చల్లో మొదటి నుంచే ఇరాన్ అణు కార్యక్రమం ప్రధాన అంశంగా ఉండనున్నట్లు పేర్కొంది. అయితే ఇది పూర్తిస్థాయి శాంతి ఒప్పంద ప్రతిపాదన కాదని, చర్చలకు సంబంధించిన ఒక రూపురేఖ మాత్రమేనని ‘ది వాల్ స్ట్రీట్ జర్నల్’ వెల్లడించింది.

నేపాల్‌లో భారీ హిమపాతం- ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఆరుగురు భారతీయులు మిస్సింగ్



నేపాల్‌లోని హిమాలయ పర్వత ప్రాంతంలో ఆరుగురు భారతీయ పర్యటకులు గల్లంతయ్యారు. దేశంలోనే అత్యంత లోతైన సరస్సుగా పేరొందిన షే- ఫోక్సుండోకు ట్రెక్కింగ్‌కు వెళ్లిన ఆరుగురు, భారీగా మంచు కురవడంతో పర్వత మార్గాల్లో చిక్కుకుపోయి ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. గల్లంతైన వారిలో ఇద్దరు మహిళలు, నలుగురు పురుషులు ఉన్నారు. వారి ఆచూకీ కోసం నేపాల్ సైన్యం సహా స్థానిక యంత్రాంగం గాలింపు చర్యలు చేపట్టింది.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, డోల్పో బుద్ధ గ్రామీణ మున్సిపాలిటీలోని 4, 8వ వార్డుల నుంచి షే-ఫోక్సుండో సరస్సు వైపు ప్రయాణించిన సమయంలో భారతీయ పర్యటకులు గల్లంతైనట్లు సమాచారం. షే-ఫోక్సుండో గ్రామీణ మున్సిపాలిటీ పరిధిలోని నుమ్లా పాస్, బగ్లా పాస్ ప్రాంతాల్లో వారు చివరిసారిగా కనిపించినట్లు స్థానిక అధికారులు వెల్లడించారు. ధో ప్రాంతం నుంచి ఫోక్సుండో సరస్సు వైపు తిరిగి వస్తుండగా వారు మంచులో చిక్కుకుపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆ ప్రాంతంలో భారీగా హిమపాతం నమోదవుతుండటంతో పర్యటకుల ప్రయాణం ప్రమాదకరంగా మారింది. వాతావరణం అనుకూలంగా లేదని, పర్వత కనుమలను దాటడం కష్టమని స్థానికులు ముందుగానే హెచ్చరించినప్పటికీ వారు ప్రయాణాన్ని కొనసాగించినట్లు అధికారులు తెలిపారు.

ఫోన్ సిగ్నల్స్ లేక ఆచూకీ కష్టం

పర్యటకుల ఆచూకీ తెలుసుకోవడంలో మొబైల్ ఫోన్ కనెక్టివిటీ లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది. 4, 8వ వార్డుల మధ్య ఉన్న పర్వత కనుమల్లో ఫోన్ సిగ్నళ్లు అందుబాటులో ఉండవని షే-ఫోక్సుండో గ్రామీణ మున్సిపాలిటీ ఛైర్మన్ ధావా సాందుక్ గురుంగ్ తెలిపారు. దీంతో గల్లంతైన వారి ప్రస్తుత పరిస్థితి, వారు ఎక్కడ ఉన్నారనే వివరాలు సేకరించడం కష్టంగా మారిందన్నారు. ఈ ఘటనపై డోల్పా జిల్లా ముఖ్య అధికారి జును హమాల్ స్పందించారు. ధో నుంచి ఫోక్సుండో సరస్సు వైపు తిరిగి వస్తున్న క్రమంలో పర్యటకులు ప్రతికూల పరిస్థితుల్లో చిక్కుకున్నట్లు తెలిపారు. వాతావరణం, పర్వత మార్గాల పరిస్థితులపై స్థానికులు హెచ్చరించినా వారు ముందుకు వెళ్లారని వివరించారు.

రంగంలోనికి నేపాల్ సైన్యం

మరోవైపు భారీగా పేరుకుపోయిన మంచు, ప్రతికూల వాతావరణం సహాయక చర్యలకు ఆటంకం కలిగిస్తున్నాయి. ఆ ప్రాంతంలో మొబైల్ కనెక్టివిటీ లేకపోవడం, దట్టమైన మంచు కారణంగా వారి ఆచూకీ గుర్తించడం మారింత కష్టంగా మారిందని అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని గుర్తించేందుకు నేపాల్ సైన్యం బృందాన్ని కూడా రంగంలోకి దించారు. అవసరమైన గాలింపు, రక్షణ చర్యల కోసం హెలికాప్టర్ ఏర్పాటు చేయాలని సంబంధిత విభాగాలను అధికారులు కోరినట్లు డోల్పా డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అనిల్ రాజ్ గిరి తెలిపారు.

అప్పర్ డోల్పాకు 244 మంది పటకులు

జిల్లా యంత్రాంగం వెల్లడించిన వివరాలు ప్రకారం, ప్రస్తుతం అప్పర్ డోల్పా ప్రాంతానికి మొత్తం 244 మంది పర్యటకులు చేరుకున్నారు. వీరిలో 149 మంది నేపాల్ పౌరులు కాగా, 44 మంది సార్క్ దేశాలకు చెందినవారు. మరో 51 మంది ఇతర విదేశీ పౌరులు ఉన్నారు. ఈ నేపథ్యంలో వాతావరణ పరిస్థితులు మెరుగుపడే వరకు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లవద్దని జిల్లా యంత్రాంగం సూచించింది. సురక్షిత ప్రాంతాల్లోనే ఉండాలని పర్యటకులను అప్రమత్తం చేసింది.

పెరుగుతున్న పర్యటకుల రద్దీ

షే-ఫోక్సుండో సరస్సు ప్రాంతానికి ఇటీవలి కాలంలో పర్యటకుల రాక పెరుగుతోంది. 2082/83 ఆర్థిక సంవత్సరం తొలి 11 నెలల్లోనే 4,882 మంది ఈ సరస్సును సందర్శించినట్లు అందుబాటులో ఉన్న గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రకృతి అందాలకు ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతం ఎత్తైన హిమాలయ పర్వతాల్లో ఉండటంతో వాతావరణ మార్పులు, మంచు కురిసే పరిస్థితులు ప్రయాణికులకు సవాలుగా మారుతున్నాయి.

జర్మనీలో హింసాత్మకంగా మారిన జెన్-జీ నిరసనలు.. ఫ్రాంక్‌ఫర్ట్‌లో దుకాణాల లూటీ

జర్మనీలో యువత చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. ‘జెన్ జెడ్ రెగెల్ట్’ పేరుతో శనివారం రాత్రి జరిగిన ఆందోళనల్లో పలు నగరాల్లో ఘర్షణలు చెలరేగాయి. ముఖ్యంగా ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో పరిస్థితి అదుపుతప్పింది. ఆందోళనకారులు దుకాణాలను దోపిడీ చేయడంతో పాటు, పోలీసులపై మోలోటోవ్ కాక్‌టెయిల్స్‌తో దాడులకు పాల్పడ్డారు.విద్యా రంగంలో నిధుల కోత, పెరుగుతున్న జీవన వ్యయం, ప్రజా సేవల క్షీణత, తప్పనిసరి సైనిక సేవ వంటి అంశాలపై యువత తమ గళాన్ని వినిపించారు. ఈ నిరసనలు బెర్లిన్, ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్ సహా దేశవ్యాప్తంగా 34 నగరాల్లో జరిగాయి. వేలాది మంది యువతీ యువకులు వీధుల్లోకి వచ్చి తమ ఆందోళనను వ్యక్తం చేశారు.అయితే, ఫ్రాంక్‌ఫర్ట్‌లో నిరసనలు హింసారూపం దాల్చాయి. నగర కేంద్రంలోని రెండు దుకాణాలను ఆందోళనకారులు లూటీ చేశారు. అనేక దుకాణాల కిటికీలను పగలగొట్టారు. ఒక ఆయుధాల దుకాణంపై కూడా దాడికి యత్నించగా, పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ఆందోళనకారులు పోలీసులపై రాళ్లు, సీసాలు, మోలోటోవ్ కాక్‌టెయిల్స్ విసరడంతో ఉద్రిక్తత నెలకొంది.

ఘర్షణలకు సైనిక చర్యలు పరిష్కారం కావు - చర్చలతో శాంతి సాధ్యం: జైశంకర్



సైనిక చర్యలు, యుద్ధాల ద్వారా ఏ సమస్యా పరిష్కారం కాదని, కేవలం చర్చల ద్వారానే ఘర్షణలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పష్టం చేశారు. అట్లాంటాలో నిర్వహించిన జీ20 విదేశాంగ మంత్రుల సదస్సులో పాల్గొన్న ఆయన సైనిక చర్యలపై భారత్ వైఖరిని స్పష్టం చేశారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాలు, ఆహార-ఇంధన భద్రత, సరఫరా వ్యవస్థల పునర్నిర్మాణంపై జరిగిన మూడు ప్లానరీ సెషన్లలో భారత్ పోషించిన పాత్రపై జైశంకర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ చర్చల సారాంశాన్ని వివరించారు. ఈ చర్చలన్నీ ఎంతో నిర్మాణాత్మకంగా, పారదర్శకంగా సాగాయన్నారు.‘ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నరెండు ఘర్షణలకు మిలిటరీ పరిష్కారాలు లేవు. ఈ వివాదాలను ఆపడానికి కేవలం దౌత్య మార్గాన్ని మాత్రమే ఎంచుకోవాలి’ అని ఆయన జైశంకర్ పేర్కొన్నారు. భారత్ దశాబ్దాలుగా అనుసరిస్తున్న చర్చల ప్రతిపాదనకు జీ20లోని పలు దేశాల విదేశాంగ మంత్రుల నుంచి విశేష మద్దతు లభించిందని జైశంకర్ తెలిపారు.

ఇంధన మార్కెట్ల రాజకీయీకరణపై ఆందోళన

ఇంధన సరఫరా వ్యవస్థల్లో కృత్రిమ ఆటంకాలు సృష్టించడం, రాజకీయ ప్రయోజనాల కోసం చమురు వాయువు పంపిణీని వాడుకోవడాన్ని జైశంకర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఈ అనైతిక చర్యల వల్ల గ్లోబల్ సౌత్ దేశాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నల్లసముద్రం ప్రాంతంలో రవాణా అడ్డంకుల వల్ల ధాన్యపు ఎగుమతులు నిలిచిపోయాయని పేర్కొన్నారు. అదే సమయంలో పర్షియన్ గల్ఫ్, ఎర్రసముద్రం ప్రాంతాల్లో చెలరేగిన ఉద్రిక్తతల వల్ల ఎరువుల సరఫరాకు విఘాతం కలిగి ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగం తీవ్ర ఒత్తిడికి గురవుతోందని వివరించారు.

సరఫరా వ్యవస్థలే ప్రాణాధారం: రూబియో

జీ20 సదస్సుకు ఆతిథ్యం ఇచ్చిన అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక ప్రగతికి భద్రమైన సరఫరా వ్యవస్థలే ప్రాణాధారమని తెలిపారు. హోర్ముజ్ జలసంధి, బాబ్ అల్-మందేబ్ జలసంధి వంటి అంతర్జాతీయ వాణిజ్య నౌకా రవాణా మార్గాలను నిరంతరం తెరిచి ఉంచాలని, కీలక ఖనిజాల సరఫరాను మరింత బలోపేతం చేయాలని రూబియో ప్రతిపాదించారు.

కీలక భేటీలు

జీ20 వేదికగా అట్లాంటాలో క్వాడ్ కూటమి (భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిత్సు మోటెగి, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి పెన్నీ వాంగ్‌లతో జైశంకర్ చర్చలు జరిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సాంకేతిక పరిజ్ఞానం, అత్యంత కీలక ఖనిజాలు, ఇంధన భద్రత సాధించడంపై ఈ భేటీ ప్రధానంగా దృష్టి సారించింది. సదస్సు సమయంలోనే రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్‌తో జైశంకర్ విడిగా భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, గల్ఫ్ ప్రాంత ఉద్రిక్తతలు, బహుపాక్షిక అంశాలపై ఇరు దేశాల నాయకులు చర్చించారు.

పటేల్ విగ్రహ ఆవిష్కరణ

ఇదిలా ఉండగా భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా అమెరికాలోని అట్లాంటాలో ఆయన విగ్రహాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రవాస భారతీయులతో పాటు అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా, అట్లాంటాలోని భారత కాన్సుల్ జనరల్ హాజరయ్యారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ పటేల్ చేసిన సేవలకు గుర్తుగా అట్లాంటాలోని భారత కాన్సులేట్ జనరల్ ప్రాంగణమైన ‘సర్దార్ పటేల్ భవన్’లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో వివిధ భారతీయ వర్గాలు, రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. విగ్రహావిష్కరణ అనంతరం జైశంకర్‌తో పాటు కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, ప్రవాస భారతీయులు పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఇదే ప్రాంగణంలో మహాత్మా గాంధీ విగ్రహం కూడా ఉంది.

రామ్‌లీలాలో 40శాతం ఖాళీగా ఉంది- మొఘల్ చక్రవర్తి కుమారుడిలా రాహుల్ గాంధీ ప్రవర్తన’- ఇండీ ర్యాలీపై బీజేపీ కౌంటర్

దిల్లీ రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన ఇండీ కూటమి ర్యాలీలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు బీజేపీ కౌంటర్ ఇచ్చింది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ “మొఘల్ చక్రవర్తి కుమారుడిలా” మాట్లాడుతున్నారని ఎద్దేవా చేసింది. ప్రధాని మోదీ, ఈసీతో పాటు 2024 ఎన్నికలపై ఇండీ కూటమి చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. ఒకవేళ 2024 ఎన్నికలు అక్రమమైతే, అప్పుడు ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ హోదా కూడా, అలాగే ఆ ఎన్నికల్లో గెలిచిన ఎంపీల హోదా కూడా అక్రమమే అవుతుందని తెలిపింది. రాహుల్ గాంధీ, ఆయన కుటుంబం భారతదేశ శ్రేయస్సు కంటే తమ సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యతనిచ్చారని బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా ఎద్దేవా చేశారు. దేశ రాజధానిలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ఈ ర్యాలీని గందరగోళ, అస్తవ్యస్తమైన ప్రదర్శనగా అభివర్ణించారు. కేసీ వేణుగోపాల్‌తో సహా కాంగ్రెస్ నాయకులంతా ఇండీ కూటమి ర్యాలీలో 10 లక్షల మంది పాల్గొంటారని చెప్పినా, వారిలో కొద్దిమంది మాత్రమే వచ్చారని సంబిత్ పాత్రా అన్నారు. రామ్‌లీలా మైదానంలో 40 శాతం స్థలం ఖాళీగా ఉందని ఆరోపించారు. రామ్‌లీలా మైదాన్‌లో చూపించిన జనసమూహం ‘ట్రిక్ ఫోటోగ్రఫీ’ అని బీజేపీ ఎంపీ ఆరోపించారు. ఈ ట్రిక్కులతో ఎవరూ ప్రధానమంత్రి కాలేరని రాహుల్ గాంధీని ఎద్దేవా చేశారు. అనేక పార్టీలు, వాటి మద్దతుదారులను ఏకం చేసినప్పటికీ, ప్రతిపక్షాలు తాము చెప్పిన సంఖ్యలో ప్రజలను సమీకరించలేకపోయాయని విమర్శించారు.

“మీరు గమనిస్తే రామ్‌లీలా మైదానంలో 40 శాతం స్థలం ఖాళీగా కనిపిస్తుంది. రాహుల్ గాంధీ, ఆయన బృందం 10 లక్షల మంది వస్తారని చెప్పారు. 28,000 కుర్చీల్లో మధ్యాహ్నం 3:30 నుంచి 4 గంటల సమయంలో సుమారు 5,000 నుంచి 7,000 కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. 10 లక్షల మంది హాజరయ్యారన్న కాంగ్రెస్ వాదన వెనుక ఉన్న వాస్తవం ఇదే. ఆ 10 లక్షల మంది ఎక్కడ ఉన్నారు? మాకు చూపించండి. ఇలాంటి జిమ్మిక్కులతో ఎవరూ ప్రధానమంత్రులు కాలేరు. ‘పీ’ (ప్రధానమంత్రి) అంటే కేవలం పదవి మాత్రమే కాదు. ఇందులో ‘ఏ’ అంటే ‘పసీనా’ (చెమట), ‘వీ’ అంటే ‘మెహనత్’ (కఠిన శ్రమ). చెమట చిందించి, కష్టపడి పనిచేయడం ద్వారానే ఒక ప్రధానమంత్రి తయారవుతారు. అన్ని పార్టీలను, జెండాలను ఒకచోట చేర్చినా, వారు 10 లక్షల మందిని సమీకరించలేకపోయారు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.